ఆదివారం, ఏప్రిల్ 14, 2024
4 PM
# సినాదం
నిఖార్సైన జర్నలిజం
Smart Edition

రాజ్యాంగం ప్రమాదంలో
## పడకూడదంటే.. : కేటీఆర్



2

## సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు..



ముంబై: బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు కలకలం సృష్టించాయి. ఆదివారం ఉదయం 4.51 గంటలకు బాంద్రాలోని ఆయన ఇంటి వద్ద దుండగులు గాల్లోకి కాల్పులు జరిపారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు మూడు రౌండ్ల కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం గెలాక్సీ అపార్టుమెంట్స్ బయట నాలుగు రౌండ్లు కాల్చారు. సమాచారం అందుకున్న ముంబై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్పులు జరిపిన వ్యక్తిని గుర్తించేందుకు యత్నిస్తున్నారు.

గతంలో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి సల్మాన్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. 1998లో కృష్ణ జింకను వేటాడి తమ మనోభావాలను కండల వీరుడు దెబ్బతీశాడని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించాడు. దీంతో ఆయనకు వై ప్లస్ కేటగిరీ భద్రతను పోలీసులు కల్పిస్తున్నారు. తాజా కాల్పుల నేపథ్యంలో ఆయన ఇంటివద్ద మరింత భద్రతను పెంచారు. గతేడాది ఏప్రిల్ 11న సల్మాన్‌కు చంపుతామంటూ బెదిరిస్తూ ఈ-మెయిల్ వచ్చింది. యూకేలో ఉంటున్న భారత యువకుడు అది చేసినట్లు గుర్తించిన పోలీసులు, అతనిపై లుక్‌అవుట్ నోటీసులు జారీచేశారు.

తెలంగాణకు ఇచ్చిన హామీలు
## మోదీ నెరవేర్చలేదు: మంత్రి పొన్నం



కరీంనగర్: తెలంగాణకు ఇచ్చిన హామీలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చలేదని, విభజన హామీలు ఎందుకు అమలు చెయ్యలేదని మంత్రి పొన్నం ప్రబాకర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. పదేళ్ల విభజన హామీల అమలు నిర్లక్ష్యంపై మంత్రి పొన్నం ఆదివారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క వైద్య కాలేజీ కూడా ఇవ్వడానికి మనసు రాలేదా? ఐదేళ్లు ఎంపీగా ఉండి ఏం చేశావ్ సంజయ్ అంటూ ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీ అంటే ఒకప్పుడు గౌరవం ఉండేదని.. బండి సంజయ్ వల్ల కరీంనగర్ పరువు పోయిందని మంత్రి పొన్నం అన్నారు. సంజయ్ అవినీతి చేయడం వల్లే.. అధ్యక్ష పదవి పోయిందన్నారు. బండి సంజయ్.. ప్రధాని మోదీ పేరుతో ఓట్లు అడగాలని.. రాముని పేరుతో కాదని అన్నారు. అభివృద్ధి చేయండి అంటే.. ఇంటింటికీ రాముని ఫోటోలు, అక్షింతలు పంపిస్తారా? అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి
# చరమగీతం పాడాలి



- కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం
- రామ మందిరం పేరుతో రెండుసార్లు అధికారం
- ఐదింటిని తమ ప్రభుత్వం అమలు చేసింది
- తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది గత ప్రభుత్వం
- ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారు
- మంత్రులు సైతం భూ కబ్జాలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చరమగీతం పాడాలని కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను రెచ్చగొట్టి.. రామ మందిరం పేరుతో రెండుసార్లు అధికారం చేపట్టిందని మండిపడ్డారు. అలాంటి బీజేపీని గద్దె దించాల్సిందేనని ఉద్ఘాటించారు.

తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇప్పటికే ఐదింటిని తమ ప్రభుత్వం అమలు చేసిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. నేతలపై ఫోన్ టాపింగ్ సైతం పెట్టి ఇబ్బందులకు గురి చేసినా.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ఫోన్ టాపింగ్ చేసిన నేతలపై రాబోయే రోజుల్లో చట్టపరమైన చర్యలు తప్పకుండా ఉంటాయని చెప్పారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని, నీటిని స్టోరేజీ చేయటంలో విఫలమయ్యారని ఆరోపించారు. వేసవి కాలంలో నీటి సమస్యను తెరమీదకు తెచ్చి.. ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అయితే.. ఇప్పుడు వారి మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

గత ప్రభుత్వంలో అధికారం చేపట్టిన మంత్రులు సైతం భూ కబ్జాలకు పాల్పడ్డారని, వారికి తగిన శాస్తి చూపిస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని నమ్మకం వెలిబుచ్చారు. కాగా.. ఈ సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను ఆదర్శంగా ..
## యువత మార్పు తీసుకురావాలి
హరీశ్ రావు



హైదరాబాద్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్బ డుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని ఆదివారం సంగారెడ్డిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను యువత ఆ దర్శంగ తీసుకొని మార్పు తీసుకురావాలని సూచించారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర విస్మరించలేనిదన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో మనందరం పయనించడమే ఆ మహనీయుడికి మనమిచ్చే అసలైన నివాళని పేర్కొన్నారు



## యాదగిరిగుట్ట ఆలయానికి పోటెత్తిన భక్తజనం

యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రంలో భక్తులు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. మాడ వీధులు క్యూ కాంప్లెక్స్ క్యూ లైన్ ప్రసాద విక్రశాల ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొన్నది.పార్కింగ్‌లో వాహనాలు అధికం కావడంతో పోలీస్ సిబ్బంది కొండపైకి వాహనాలు అనుమతించడం లేదు. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందని భక్తులు వెల్లడించారు.



## యాంటీ ట్యాంక్ మిస్సైల్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీవో..!

భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది. రాజస్థాన్‌లో శనివారం యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థని నిర్వహించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన ఈ క్షిపణి వ్యవస్థను ఎక్కడికైనా తీసుకువెళ్లే అవకాశం ఉన్నది.దీంతో సైన్యంలోకి యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను చేర్చడానికి మార్గం సుగమమైంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ వెపన్ సిస్టమ్‌ను రూపొందించిందని అధికారులు తెలిపారు. ఇందులో ఎంపీఏటీజీఎం, లాంచర్, టార్గెట్ అక్విజిషన్ ఎక్విప్మెంట్, ఫైర్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను విజయవంతంగా పరీక్షించినందుకు డీఆర్డీవో, భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక ఆధారిత రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో స్వావలంబన సాధించే దిశగా ఇది ఓ కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన
## నడుస్తోంది
ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




02

రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి
## యువతకు మేలు చేస్తా..
వెంకట్రామిరెడ్డి

మెదక్ : మెదక్గ డ్డ అంటేనే గులాబీ అడ్డ అని, మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, పి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం తూప్రాన్‌లో జరిగిన తూప్రాన్, మనోహరబాద్ మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడా అధికారిగా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పని చేశా న్నారు. నాటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 ఏండ్లు ముందుకు పోయిందన్నారు. మాయ మాటలు రావని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు.నాకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు. రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.



# రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే.. : కేటీఆర్

**హైదరాబాద్:** రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుని ఆశయాల దిశగా అందరం ముందుకు సాగుదామన్నారు. తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు కేసీఆర్ ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏండ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొనసాగించామని, ప్రజా పోరాటంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పదేండ్లు తమ ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు.



విద్యతోనే వికాసం వస్తుందని, వికాసంతోనే ప్రగతి వస్తుందని, ప్రగతి తోనే సమానత్వం వస్తుందన్న అంబేద్కర్ ఆలోచనతో 1022 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. వాటినుంచి బయటకు వచ్చిన లక్షల మంది భవిష్యత్ తెలంగాణ పౌరులు నేడు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నారని వెల్లడించారు. వీరంతా జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్నారు. గురుకులాల్లో చదువుకున్న పిల్లలు అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తారని చెప్పారు.

ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారని చెప్పారు.

సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని వెల్లడించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.




## చల్లబడిన వాతావరణం.. మరో రెండు రోజులు ఇలాగే..



**హైదరాబాద్ సిటీ:** నగరంలో శనివారం ఉదయం పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఐదు రోజుల క్రితం వరకు 40-42 డిగ్రీలు నమోదైన పగటి ఉష్ణోగ్రతలు రెండురోజులుగా 36-37 డిగ్రీలకు తగ్గాయి. దీంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత తగ్గిపోయింది. రాత్రిళ్లు చలిగాలుల ప్రభావం పెరగడంతో నగరవాసులకు కాస్త ఉపశమనం దొరికింది. మరో రెండురోజుల పాటు నగరంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని బేగంపేట వాతావం ణశాఖ అధికారులు తెలిపారు. ఆది, సోమవారాల్లో గరిష్ఠంగా 36, కనిష్ఠంగా 26 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలుంటాయన్నారు. గాలులు ఆగ్నేయ దిశగా గంటలకు 6-10 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముంటుందని తెలిపారు. శనివారం మౌలాలి - 37.6, గణాంకభవన్- 35.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## నేడు హైదరాబాద్‌కు రానున్న కేసీ వేణుగోపాల్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈరోజు సాయంత్రం 6గంటలకు శంషాబాద్‌లోని నోవోటెల్ హొటల్లో కాంగ్రెస్ నేతల కీలక సమావేశం జరగనుంది. ఈ భేటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ , మంత్రులు , పార్టీ కీలక నేతలు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయనున్న అభ్యర్థులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రధానంగా పార్టీ ప్రచార వ్యూహంపైన కేసీ వేణుగోపాల్ దిశా నిర్దేశం చేశారు.
అలాగే పాంచ్ న్యాయ్ గ్యారెంటీలు, పార్టీ మేనిఫెస్టోని నెల రోజుల్లో ప్రతి ఇంటికీ ఎలా తీసుకెళ్లే అంశంపై కేసీ వేణుగోపాల్ నేతలతో చర్చలు జరపనున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీల సభల ఏర్పాట్లు, వాటికి సంబంధించిన షెడ్యూల్‌పైన సమీక్ష చేయనున్నారు. ఏఐసీసీ నిర్వహించిన సర్వేలలో నియోజకవర్గల్లో పార్టీ పరిస్థితిపై చర్చించనున్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్నా ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులపై ఈరోజు క్లారిటీ వచ్చే అవకాశముంది. కాగా ఈ సమావేశానికి పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు హాజరుకానున్నారు

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

నల్లగొండ : రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఆదివారం మిర్యాలగూడలో బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావే శంలో పాల్గొని మాట్లాడారు. ఫేక్ కేసులు, లీకులు తప్పా కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదన్నారు. నీళ్లలేక పొలాలు ఎండి పోతుంటే ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్య పాలనలో నా ఫోన్ కూడా ట్యాప్ చేశారన్నారు. లగడపాటి రాజగోపాల్ నాఫోన్ ట్యాప్ చేశారు. వాళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




తెలంగాణ ఉద్యమంలో నాయ కుల ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నాం. పోలీసులను ఏనాడు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోలేదన్నారు. ఎండిన పంటలకు నీళ్లు ఇవ్వమంటే చేతకాని దద్దమ్మలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇక జిల్లా పిచ్చి మంత్రి ఎగిరెగిరి పడుతున్నాడు. మేము అధికారంలో ఉన్నప్పుడు సాగర్ డెడ్ స్టోరేజ్‌లో కూడా నీళ్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు సాగర్‌లో నీళ్లు ఉన్నా ఇవ్వలేని రండలు, చేతకాని వెదవలు కాంగ్రెస్ వాళ్లు అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సకల భోగాలు అనుభవించి ఇప్పుడు ఆరోపణలా?

### సతీష్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** కె.కేశవరావు వ్యవహారం కడుపునిండా తిన్నాక గారెలు చేదు అన్నట్టుగా ఉంది. బీఆర్ఎస్ పార్టీలో సకల భోగాలు అనుభవించి ఇప్పుడు అవాకులు చవాకులు పేలుతున్నారు. కేటీఆర్ తన కుటుంబాన్ని చీల్చారంటూ చిల్లర ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేకే కుటుంబాన్ని ఆయనే స్వహస్తాలతో చీల్చుకున్నారు. కూతురి రాజకీయ భవిష్యత్తు కోసం కొడుకును దూరం చేసుకున్నారని చెప్పారు. కొడుకును పార్టీ మారమని అర్ధరాత్రి మెజులు పెట్టి వేధించింది దూరం చేసుకున్నది ఆయనేనని పేర్కొన్నారు. తాను చేసిన తప్పుకు కేటీఆర్ పై విమర్శలు చేయడం అంత చిల్లర పని మరొకటి లేదని విమర్శించారు. కేశవరావుకు బీఆర్ఎస్లో ఇచ్చిన గౌరవం ఆయన దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎక్కడ దొరకలేదు. ఆయనకు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చారు. పార్టీ జనరల్ సెక్రటరీ బాధ్యతలు కూడా ఇచ్చారు. మాట్లాడటం రాకున్నా మర్యాద ఇచ్చారు.. కనీసం ఒక వేదికపై పదిమంది వినగలిగేలా, పదిమందికి అర్థమయ్యేలా మాట్లాడలేకపోయినా.. సీనియర్ నాయకుడు కాబట్టి కేసీఆర్, కేటీఆర్ ఆయనకు సముచిత గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆయనకే కాదు ఆయన కుటుంబానికి చాలా చేశారని చెప్పారు. అసలు రాజకీయం తెలవని ఆయన కూతురుకి హైదరాబాద్ మేయర్ గా అవకాశం కల్పించారు. ప్రచారంలో అన్ని తానే ఉండి గెలిపించిన వ్యక్తి కేటీఆర్ అని పేర్కొన్నారు.
అంతేకాదు తన కొడుక్కి పదవి కావాలని అడగ్గానే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. అయినా కేశవరావు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇన్ని చేసినా తన కొడుకుకి ఎమ్మెల్సీ ఇవ్వలేదంటూ ఇప్పుడు ఆయనను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి చేస్తున్నది తప్పు అనే విషయం తెలుసు కాబట్టి ఆయన కుమారుడు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. కాంగ్రెస్‌లో ఏం దక్కుతుంది? కొనసాగుతానని ప్రకటించారు. కేకేకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దానికంటే గొప్ప గౌరవం ఇప్పుడు కాంగ్రెస్ లో ఏం దక్కుతుంది? ఇప్పటికిప్పుడు కేకేను



సీఎంగా ప్రకటిస్తారా? లేకపోతే ఇంకేదైనా అత్యున్నత పదవి ఆయన చేయాల్సి ఉందా? అని ప్రశ్నించారు. కేవలం స్వార్థం కోసం పార్టీ మారి ఇప్పుడు నంగనాచి దొంగ ఏడుపులు ఏడ్చినంత మాత్రాన అబద్ధం నిజం అయిపోదన్నారు.
ఇప్పుడు ఏదో ఎన్నికల ముందు ఏడ్చి సెంటిమెంట్ డ్రామా రగిలించి బీఆర్ఎస్ పార్టీపై ఒక తప్పుడు ముద్ర వేయాలని చేస్తున్న కుట్రలు ఎట్టి పరిస్థితుల్లోనూ సఫలీకృతం కాబోవన్నారు. కేకే ఇకనైనా ఇలాంటి చిల్లర చీప్ టెక్నిక్స్ మానేసి కేసీఆర్ కేసీఆర్, కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మియాపూర్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

హైదరాబాద్ : రాష్ట్రంలో జోరుగా క్రికెట్ బెట్టింగ్( దందా సాగుతున్నది. తాజాగా ముగ్గురు క్రికెట్ బెట్టింగ్ ముఠా సభ్యులను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్క సమాచారం మేరకు మియాపూర్ పరిధిలో దాడి చేసి ముగ్గురిని పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.96 లక్షలు, 4 సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా బెట్టింగ్ పాలపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## టీఎస్ఎస్పీడీసీఎల్ యాప్‌లో కొత్త ఆప్షన్లు..

**హైదరాబాద్ సిటీ:** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ యాప్ అప్‌డేట్ వెర్షన్ అందుబాటులోకి తెచ్చింది. టీఎస్ఎస్పీడీసీఎల్ యాప్ లో కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడం మొదలు బిల్లు చెల్లింపు, గతేడాది మొత్తం వినియోగించిన యూనిట్లు, బిల్లింగ్ వివరాలు తెలుసుకోవచ్చు. విద్యుత్ అంతరాయం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, ఇతర సరఫరా సమస్యలు, విద్యుత్‌మీటర్‌లో తలెత్తే సమస్యలు, మీటర్ కాలిపోతే ఫిర్యాదు, బిల్లింగ్ సమస్యలపై యాప్‌లోనే వినియోగదారులు ఫిర్యాదు చేసుకోవచ్చు. కొత్త విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తులు, కేటగిరీ మార్పు, గ్రీన్ టారిఫ్, సోలార్ రూఫ్ టాప్ కోసం యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యుత్ చౌర్యంపై రిపోర్ట్ చేయడం, టారిఫ్ వివరాలు, సేఫ్టీ టిప్స్ వంటి వివరాలు యాప్‌లో చూసుకోవచ్చు. అప్‌డేట్ చేసిన యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకొని యూఎస్సీ నంబర్ నమోదు చేసుకుంటే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు. యాప్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే యాప్ వాడుతున్న వినియోగదారులు కొత్త వెర్షన్ అప్‌డేట్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.




## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్:** రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు పై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంగా వస్తున్న కారు హిమాయత్ సాగర్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన కారు ఔటర్‌పై డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు అయింది. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి.. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్షతగాత్రులను శంషాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కారులో అందరూ యువకులే ఉన్నారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన యువకులు గౌతమ్, ఆనంద్‌గా గుర్తించారు. డివైడర్‌ను ఢీ కొట్టిన కారు ఐదు పల్టీలు కొట్టింది. కారు పల్టీలు కొడుతుండగానే... కారులో నుంచి ఇద్దరు యువకులు పడిపోయారు. ప్రమాద సమయంలో కారు 180 కి.మీ. స్పీడ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.




## హైదరాబాద్-బెంగళూరు .. భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ : హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. శంషాబాద్ నుంచి గండిగూడ, చెర్లగూడ వరకు వాహనాలు నిలిచిపోయాయి. నేషనల్ హైవేపై వాహనం బోల్తాపడటంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## మంత్రదండంతో పేదరికం నిర్మూలిస్తారా? రాహుల్ వ్యాఖ్యలపై మోదీ ఫైర్

తాము అధికారం లోకి రాగానే ఒక్క దెబ్బకు పేదరికాన్ని నిర్మూలిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. దేశం నుంచి ఒక్కసారిగా పేదరికాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ రాజు (రాహుల్ గాంధీ) వద్ద మంత్రదండం ఏమైనా ఉందా అని మోదీ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఒకే దెబ్బతో తాను దేశంలో పేదరికాన్ని పారదోలుతానని రాహుల్ చెప్పగానే దేశ ప్రజలంతా ఆశ్చర్యపోయారని అన్నారు.



ఈ రాచరికపు మెజీషియన్ ఇప్పటివరకూ ఎక్కడ దాగిఉన్నారని దేశం అడుగుతున్నదని చెప్పారు. గత వారం రాజస్థాన్‌లో ఓ ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అధికారం చేపడితే ఒకే దెబ్బకు పేదరికం తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. పేదరిక రేఖ దిగువన ఉన్న కుటుంబాలకు ఏటా రూ. లక్ష నగదు అందచేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద పేద కుటుంబాల మహిళలకు ప్రతి ఏటా రూ. లక్ష అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక హోషంగాబాద్ ర్యాలీలో ప్రధాని తన ప్రసంగం కొనసాగిస్తూ స్వాతంత్ర్యానంతరం పలు దశాబ్ధాల పాటు ఒకే కుటుంబం నేరుగా లేకుంటే రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రభుత్వాన్ని నడిపిందని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. తాము కోరుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పేకమేడల్లా కూల్చివేసిందని ఆరోపించారు. అదే కుటుంబం దేశంలో ఎమర్జెన్సీ విధించిందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేస్తే దేశం దివాళా తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మేనిఫెస్టోను బాధ్యతగా రూపొందించాలని, దేశ ప్రజలకు ఇచ్చే హామీలను నెరవేర్చాలనే ఆసక్తి విపక్షాలకు లేదని దుయ్యబట్టారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికి సమ న్యాయం

హైదరాబాద్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం లభిస్తుందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

మోండా డివిజన్..
మోండా డివిజన్ లోని ఆదయ్య నగర్ కమాన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు .దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదయ్య నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎం. రాజు, జ్ఞానేశ్వర్, వెంకటేష్ నేత, బీఆర్ఎస్ నాయకులు నాగులు, సాయిబాబా, అమర్ తదితరులు పాల్గొన్నారు.



బన్సీలాల్ పేట డివిజన్..
బన్సీలాల్ పేట డివిజన్ లోని బీజేఆర్ నగర్, ఐడీహెచ్ కాలనీలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. %×ఐం% కాలనీలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, బీజేఆర్ నగర్ అధ్యక్షుడు బలరాం, నాయకులు గజ్జల శ్రీనివాస్, వినోద్, శివ, నర్సింగ్, మహేష్, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట డివిజన్..
బేగంపేట డివిజన్ లోని ఎన్‌బీటీ నగర్, ఓల్డ్ కష్టమ్ బస్తీలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్పొరేటర్ టి.మహేశ్వరి తో కలిసి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. %చీదీ% నగర్ లో అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు తాళ్ల రాజు, నర్సింగ్ రావు, నాగరాజు, రాజయ్య, అజ్మత్ %దీ=ా% నాయకులు శ్రీహరి, ఆరీఫ్, ఓల్డ్ కష్ట మ్ కు చెందిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.